తార్నాకలో రోడ్డు ప్రమాదం..

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 31: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. లాలాపేటలోని సంతోషిమాత దేవాలయం సమీపంలో నివాసముంటున్న సాయివర్ధన్ (25) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. మంగళవారం తన స్నేహితుడి ద్విచక్ర వాహనంపై లాలాపేట అంబేద్కర్ విగ్రహం నుంచి మౌలాలి వైపు వెళ్తున్నాడు. తన స్నేహితుడు బైక్ నడుపుతుండగా వెనుక కూర్చున్నాడు. ఈ క్రమంలో హెచ్‌పీ పెట్రోల్ బంకు వద్దనున్న మూలమలుపు వద్ద బైక్ ఒక్కసారిగా స్కిడ్ కావడంతో నేరుగా వెళ్లి పార్క్ చేసి ఉన్న ఒక ఆటోను ఢీకొట్టారు. దీంతో సాయివర్ధన్ తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి స్నేహితుడికి కాలు విరిగింది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న లాలాగూడ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

HDFC బ్యాంక్ లిమిటెడ్

డి.నెం. 1-10-60/3, 3వ అంతస్తు, లీగల్ డిపార్ట్‌మెంట్, సూర్యోదయ కాంప్లెక్స్, షాపర్స్ స్టాప్ ఎదురుగా, బేగంపేట్, హైదరాబాద్-500 016, **ముంబై:** +91-9010878625.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదవబడే అనుబంధం IV ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **HDFC బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన వినియోగదారులను కోరుతూ డిమాండ్ నోటీసులను జారీ చేశారు. **వివరాలు దిగువ ఇవ్వబడినవి:**

వినియోగదారు పేరు	13(2) నోటీసు తేది	నోటీసు మొత్తం
1) ఎక్సెల్ (Excel) ఆటోకార్; ప్రాతినిధ్యం వహించు రాని ప్రాపెయిటర్: పువ్వాడ అంజి	11/09/23	రూ.17,55,377/- (పదిహేడు లక్షల యాభై ఐదు వేల మూడు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తుల వివరణ: ఆస్తి షెడ్యూల్-1: తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, కూకట్‌పల్లి మున్సిపాలిటీ, బాలానగర్ రెవెన్యూ మండలం, హైదర్ నగర్ గ్రామం వద్దగల భవ్యాస్ శ్రీనివాసం, సర్వే నెం. 76A, 77B, 77Aలో ఖాళీ భూమి భాగంపై 66 చ.గజాల (6755 చ.గజాల మొత్తంలో) విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతోసహా 2310 చ.అడుగుల (కామన్ ఏరియా కలుపుకుని) బిల్టప్ ఏరియాతో ఇం.నెం. 1-2-44/B5/405, నెం. 405 (నాలుగవ అంతస్తులో) కలిగిన ఫ్లాట్ యావత్తూ యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ విధానంలో తనఖా. **సరిహద్దులు:** తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ, ఉత్తరం: మెట్లు & ఖాళీ, దక్షిణం: ఖాళీ.

ఆస్తి షెడ్యూల్-2: ఖమ్మం సిటీ & జిల్లా, కవిరాజ్ నగర్ వద్దగల ఖానాపురం హవేలి రెవెన్యూ సర్వే నెం. 235 మొత్తంలో ప్లాట్ నెం. 4 & 5లో 600 చ.గజాలు లేదా 501.66 చ.మీటర్ల విస్తీర్ణం, నెం. 5-1-553 కలిగిన RCC రూఫ్ నివాస ఇల్లు యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ విధానంలో తనఖా. **సరిహద్దులు:** తూర్పు: 30' వెడల్పు కార్పొరేషన్ రోడ్, పడమర: M.సుజాత (భర్త: నరసింహారావు) ప్లాట్ నెం. 3 (ఇం.నెం. 5-1-554), ఉత్తరం: 3'-0'' వెడల్పు కార్పొరేషన్ రోడ్, దక్షిణం: G.రవీంద్రబాబు ఇల్లు (ఇం.నెం. 5-1-552), ప్లాట్ నెం. 16 & 17.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 4 క్రింద తతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ పైన వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **27 జనవరి, 2024**న లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

తేది: 27-01-2024 **అధీకృత అధికారి,**
ప్రదేశం: హైదరాబాద్ **HDFC బ్యాంక్ లిమిటెడ్.**

FORM NO. URC-2
Advertisement giving notice about registration under Part I of Chapter XXI
[Pursuant to section 374(b) of the companies Act, 2013 and rule 4(1) of the companies (Authorised to Register) Rules, 2014]

1. Notice is hereby given that in pursuance of sub-section (2) of section 366 of the Companies Act, 2013, an application has been made to the Registrar of Companies, Central Registration Centre, Ministry of Corporate Affairs, At: Indian Institute of Corporate Affairs (IICA), Plot No. 6, 7, 8, Sector 5, IMT Manesar, Gurgaon, Haryana, India-122050 that **M/s IDNOR TECHNOLOGIES LLP,** may be registered under Part I of Chapter XXI of the Companies Act 2013, as a company limited by shares.
2. The principal objects of the company are as follows:
a. To carry on the business in India and abroad of online support service, consulting, conducting, designing, developing, dealing, innovating, programming, advertising, marketing, processing, procuring, providing, testing, storing. improving, importing, exporting, tracking, servicing, altering, improving. integrating and otherwise deal in all types of online support services and online solutions in India and/ or abroad and to promote and market the product and technology, provide technical support and services.
3. A copy of the draft memorandum and articles of association of the proposed company may be inspected at the office at Plot No: 83/A, M.L.A Colony, Road No: 12, Banjara Hills, Hyderabad, Telangana, 500034.
4. Notice is hereby given that any person objecting to this application may communicate their objection in writing to the Registrar at Central Registration Centre (CRC), Indian Institute of Corporate Affairs (IICA), Plot No. 6, 7, 8, Sector 5, IMT Manesar, Gurgaon (Haryana), Pin Code-122050, within twenty-one days from the date of publication of this notice, with a copy to the company at its registered office.

Name(s) of Applicant For IDNOR TECHNOLOGIES LLP
1. Praveena Katta
2. Katta Sundeep Reddy

Dated: 30.01.2024
Place: Hyderabad

చిల్లర లేదన్నందుకు
కండక్టర్‌పై దాడి



మన్సూరాబాద్, జనవరి 31: కండక్టర్‌ను అసభ్య పదజాలంతో దూషించి.. దాడికి పాల్పడిన ఓ యువతిపై ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వారం రోజుల కిందట జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. జనవరి 25న ఉదయం హయత్‌నగర్ డిపో-1కు చెందిన ఆర్టీసీ బస్సు రూట్ నం. 72 హయత్‌నగర్ నుంచి అప్జల్‌గంజ్‌కు బయలుదేరింది. ఉదయం 5.30 గంటల సమయంలో ఎన్టీఆర్‌నగర్ మార్కెట్ ఎదురుగా ఉన్న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద ఓ యువతి బస్సు ఎక్కింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కావడంతో జీరో టికెట్ కొట్టేందుకు ఒరిజినల్ ఆధార్ కార్డు లేదా మరేదైన ఐడీ ప్రూఫ్ చూపాలని కండక్టర్ గంగాధర్ కోరాడు. యువతి వద్ద ఎలాంటి ఐడీ ప్రూఫ్ లేకపోవడంతో టికెట్ తీసుకోవాలని కోరగా.. సదరు యువతి రూ.500 నోటు ఇచ్చింది. బస్సు మొదటి ట్రిప్పు కావడంతో టికెట్‌కు సరిపడా చిల్లర ఇవ్వాలని కోరాడు. చిల్లర ఇవ్వమని కోరిన కండక్టర్ అంతు చూస్తానంటూ తన సెల్‌ఫోన్‌లో అతడి చిత్రాన్ని తీసింది. అంతటితో ఆగకుండా అసభ్య పదజాలంతో దుర్భాషలాడుతూ బస్సులో నానా హంగామా సృష్టించింది. తన పేరును ఎండీ సయ్యద్ అని చెప్పి బస్సులో వీరంగం సృష్టించింది. ప్రయాణికులు, ఇతర ఆర్టీసీ సిబ్బంది కలుగజేసుకోవడంతో ఎట్టకేలకు సదరు యువతి బస్సు దిగి వెళ్లి పోయింది. హయత్‌నగర్ డిపో-1 మేనేజర్ జలగం విజయ్ బుధవారం ఉదయం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. యువతి ఆచూకీ కోసం పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

బ్యాక్‌లాక్స్ ఉన్నాయని విద్యార్థి ఆత్మహత్య

కాచిగూడ, జనవరి 31: బ్యాక్‌లాక్స్ ఉన్నాయని మనస్తాపంతో బీ- ఫార్మాసీ విద్యార్థి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ మల్లికార్జున్ కథనం ప్రకారం.. గచ్చిబౌలి ప్రాంతానికి చెందిన ఎన్.ఉదయ్ కుమార్ (22) బీ-ఫార్మాసీ నాల్గో సంవత్సరం చదువుతున్నాడు. ఎంత చదువుతున్నప్పటికీ బ్యాక్‌లాక్స్ ఉంటున్నాయన్న మనస్తాపంతో మంగళవారం రాత్రి మలక్‌పేట- డబీర్‌పుర రైల్వే స్టేషన్ల మధ్య వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

కట్టేసి కొట్టి.. నోట్లో గుడ్డలు కుక్కి
వృద్ధురాలి దారుణ హత్య

కవాడిగూడ, జనవరి 31: ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని కొట్టి, కుర్చీలో బంధించి.. ఇంట్లో నుంచి డబ్బు, నగలు ఎత్తుకెళ్లారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన స్నేహలత (61) దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. దోమలగూడ గగన్‌మహల్‌లోని రాధామాదవ్ నివాస్ మొదటి అంతస్తులో మహేశ్ తన భార్య స్నేహలత, కుమారుడు పవన్‌తో కలిసి ఉంటున్నాడు. స్నేహలత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా బిహార్‌కు చెందిన మహేశ్‌ను పనిమనిషిగా పెట్టుకున్నారు. బుధవారం స్నేహలత కుటుంబ సభ్యులు మార్కెట్‌కు వెళ్లగా.. ఒంటిరిగా ఉన్న స్నేహలతను మహేశ్ మరో వ్యక్తితో కలిసి కుర్చీలో బంధించాడు. కొట్టి, అరుపులు బయటకు వినిపించకుండా నోటిలో గుడ్డలుకుక్కారు. అనంతరం బీరువాలో ఉన్న నగదు, బంగారాన్ని తీసుకొని పారిపోయారు. కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూడగా.. స్నేహలత కుర్చీలో బంధించి, అపస్మారక స్థితిలో ఉంది. ఆమెను వెంటనే హైదర్‌గూడలోని అపోలో దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారని కుటుంబ సభ్యులు తెలిపారు. మహేశ్ కనిపించకపోవడంతో అతడే హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఘటనా స్థలాన్ని గాంధీనగర్ ఏసీపీ రవికుమార్, దోమలగూడ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డితోపాటు క్లూస్‌టీం సందర్శించాయి. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మహేశ్ కోసం గాలిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ సస్పెండ్
ఉత్తర్వులు జారీ చేసిన నగర పోలీసు కమిషనర్
సినీ నిర్మాత అంజిరెడ్డి హత్య కేసు దర్యాప్తులో అలసత్వమే కారణం

మారేడ్‌పల్లి, జనవరి 31: సినీ నిర్మాత అంజిరెడ్డి హత్య కేసు దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన గోపాలపురం పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఎస్ఐని కూడా సస్పెండ్ చేస్తూ.. నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సంగీత్ చౌరస్తా సమీపంలో ఉన్న డీ మార్టు బిల్డింగ్ మూడో సెల్లార్‌లో 2023, సెప్టెంబర్ 29న సినీ నిర్మాత అంజిరెడ్డి హత్యకు గురయ్యాడు. అంజిరెడ్డి ఇంటిని కొనుగోలు చేస్తానని చెప్పి జీఆర్ కన్వెన్షన్ నిర్వాహకుడు రాజేశ్ ఆయనతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. కోట్ల రూపాయల విలువజేసే ఇంటిని తక్కువ ధరకు కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో రాజేశ్ ముందుగా వేసుకున్న పథకం ప్రకారం అంజిరెడ్డికి ఫోన్‌చేసి డబ్బులు ఇస్తాను.. డీ మార్టు వద్దకు రమ్మని చెప్పాడు. అక్కడికి వచ్చిన అంజిరెడ్డిని బెదిరించి, డబ్బులు మొత్తం చెల్లించినట్లు కాగితాలపై సంతకం చేయాలని ఒత్తిడి చేశాడు. అంజిరెడ్డి నిరాకరించడంతో రాజేశ్‌తో పాటు మరికొందరు వ్యక్తులు కలిసి కొట్టి హత్యచేసి, పారిపోయారు. ఆ తర్వాత కారు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అనంతరం అంజిరెడ్డి కుమారుడికి నిందితులు ఫోన్‌చేసి.. మీ నాన్న ప్రమాదంలో మృతి చెందాడని చెప్పారు. సమాచారం అందుకున్న గోపాలపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ కేసులోని ఆరుగురు నిందితులను అప్పట్లో అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు విచారణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని తేలడంతో ఇన్‌స్పెక్టర్ మురళీధర్, ఎస్ఐ దీక్షిత్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ నగర పోలీసు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఓయూలో విద్యార్థి ఆత్మహత్య

నవీన్

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 31: ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఒకరు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఓయూ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం.. జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన నవీన్ (23) ఓయూ కామర్స్ కళాశాలలో ఎంకామ్ రెండో సంవత్సరం చదువుతూ.. మంజీరా హాస్టల్‌లో ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న నవీన్.. సోమవారం రాత్రి గడ్డికి చల్లే పురుగుల మందు తాగాడు. గమనించిన తోటి విద్యార్థులు వెంటనే గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319189

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్

★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

HOME TUTIONS

★Class Room and Home Tuitions: 6th to 10th, 11th, 12th Class, Inter, EAMCET, NEET, IIT etc., Welcome Home Tutors. Contact: D.Manohar. 9701004500. NT-313876

OLD AGE HOME



★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319227

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 19/04-రామేశ్వరం 24 క్షే॥; ★కాశీ యాత్ర-13/03, 23/03, 18/04, 23/04, 04/05, 19/05, 23/05, 02/06; ★ముక్తినాథ్ యాత్ర-28/03, 25/04; ★చార్‌ధామ్-12/05, 23/05, 26/05; ★అమరనాథ్-02/07, 16/07 @ 9908844377. NT-313879

★29/02-రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 10 రో॥, 22 యా॥; ★16/03-కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04-కాశీలో 9 ని॥; ★27/04-అష్ట వినాయకులు; ★09/05-భువనేశ్వర్, కలకత్తా, గంగాసాగర్; ★02/06-బద్రీ, కేదార్ యాత్రలకు సంప్ర॥: భాస్కరరావు, Ph: 9848486847. NT-313986

PLOT FOR SALE

★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255 NT-320380

★హైదరాబాద్-విజయవాడ హైవే అతి దగ్గర కొయ్యలగూడెంలో HMDA వెంచర్‌లో CC రోడ్స్‌తో ఓపెన్ ప్లాట్స్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. Ph: 9440919381 / 9700363377. NT-313875

PLOT FOR SALE

★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ఫ్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

FLAT FOR SALE

★2BHK W/F Ground Floor, 1137 Sft., 35.1 Sq.yds. UDS, Semi Gated 6yr. Old. Price-88LK, Slightly Negotiable @ Masjidbanda, Kondapur, Ph.No. 8978982622 & 9000321789. NT-319817

HOUSE FOR SALE

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

★5 years Old డూప్లెక్స్ ఇల్లు 3 బెడ్‌రూమ్స్ East ఫేస్, 150 Sq.yards, 2250 Sft. శ్లాబ్ ఏరియా, శ్రీ సాయిబాలాజీ హోమ్స్, బడంగ్‌పేట్, Hyd., Ph: 9000896874. NT-311507

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్ర: 9666554948. NT-313197

★Wanted Air Vessels MS/SS Tanks Designer. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313981

★Wanted Labour Supply for Patancheruvu Factory for Fabrication and Erection. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313982

★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ & ITI అసిస్టెన్స్ మెకానిక్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర: 9392663777, 9246663777, 9290003999. NT-313878

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899. NT-319428-All

లేడీ టెలికాలర్స్

★ఏ.ఎస్.రావ్ నగర్ నందు పని చేయుటకు ''లేడీ టెలికాలర్స్'' కావలెను. జీతం: 10K-12K + ఇన్సెంటివ్స్, వయస్సు: 25-35 సం॥లు. హాస్‌వైఫ్స్ కూడా అర్హులే. Ph: 6303919015. NT-313992

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా ''టైలర్స్'' మరియు ''కట్టింగ్ మాస్టర్స్'' కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319360

SCHOOL BUILDING LEASE

★(G+3) Area 700 SqYds, 10567 Sft (Each Flr 2561 Sft), 16 Rooms, Play Ground, Chaitanyapuri, Next to Chaitanyapuri P.o., Dilsukhnagar, call: 8978705857, 9581455855. NT-319675

CHANGE OF NAME

★I, VARDHA RAMESH GOUD, S/o. Narayana Goud, Age: 40 Yrs., Occ: Pvt. Employee, R/o. H.No. 2-45, Brahmanapally Village, Abdullapurmet Mandal, R.R. Dist., T.S.-501 511, have stated that My Son's Name VARDA RITHWIK GOUD was Changed as VARDHA VISHWAK GOUD. NT-311508

★I, MUKESH KOTHARI, S/o. Amar Chand Kothari, R/o. 3-4-512/2, 4th Floor, KB Villa, Barkathpura, Hyderabad, TS-027. Change My Name as "MUKESH KUMAR KOTHARI". NT-PB

★I, VASOORI VENKATESWARLU, S/o. Late V Subbaiah, D.O.B: 07-05-1972, R/o. H.No. 8-52/2, Dwarakanagar, Boduppal Muncipal Corporation, Medipally Mandal, M-M.Dist., T.S. Intend to Change My Name as VASURI VENKATESWARLU, S/o. Late V Subbaiah. Shall hence forth with My Name is VASURI VENKATESWARLU. NT-319682

★I, ANITA SARAOGI, W/o. Surendra Kumar Saraogi, R/o. 6/604, Puppalaguda, Rangareddy-500 089. Changed My Name from ANITA SARAWAGI to ANITA SARAOGI. NT-PB

★I, NAJAM UNNISA BEGUM, D/o. Mohammed Moinuddin, R/o. 20-7-245, Qazipura, Shahali Banda, Hyderabad have Changed My Name to NAJAM UNNISSA BEGUM for all purposes. NT-10016

★I, LALI ALIAS ANITA SHARMA, W/o. Rajesh Sharma, R/o. 14-10-1477-1, Asifnagar, Dhoolpet, Hyderabad, Nampally-500 006 have Changed My Name to ANITA SHARMA for all purposes. NT-3082

LOST

★Lost Passport (Number V5323781). If found, please Contact: rajeshicai.1986@gmail.com NT-47075

LOST

★I, PULLA VINAY KUMAR, S/o. Late P. Sai Ramana, R/o. 7-2-1295, SRT-1040, Meher Nivas, Sanath Nagar, Hyderabad-500 018. I have Misplaced My Original Passport Residence Near Sanath Nagar, No. H8336726. If found, Ph: 9866596616. NT-414

★I, CINGIREDDY NAVEEN KUMAR, S/o. Cingireddy Sreeramulu, R/o. H.No. 7-1-276/B/30, Renuka Nagar, Balkampet, Ameerpet, Hyderabad-500 038. I have Lost/ Misplaced My Original Link Sale Deed Doct. bearing No. 73 of 1982 and Gift Deed bearing No. 525/1994, while travelling on S.R.Nagar towards Balkampet on 16-01-2024. If found, Ph: 9000265551, 8897901115. NT-415

★I, BH. RAJA RAMBABU, S/o. Nagabhushanam, Flat No. 101, 1st Floor, bearing M.C.H. No. 8-3-191/94, Vastu Apartment, Vengal Rao Nagar-500 038. My Original Document (Sale Deed Doct. No. 4903/1994) and Link Document (Document No. 3481/1994, while traveling Vengal Rao Nagar to Madhura Nagar on 22-01-2024. If found, Ph: 9885446270. NT-417

★I, BH. RAJA RAMBABU, S/o. Nagabhushanam, Flat No. 301, bearing M.C.H. No. 8-3-191/94, Vastu Apartment, Vengal Rao Nagar, Hyd.-500 038. Sale Deed Doct. No. 4911/1994, Dated 7th November. That My Link Document vide Document No. 3392/1991 has been Lost by me while I was travelling in Auto from My Vengal Rao to Madhura Nager on 22-01-2024. If found, Ph: 9885446270. NT-416

★I, PALLEBOYINA JAYA SREE, W/o. P.Chandra Sekhar, R/o. 1-4-879/39, F-102, Udayas Surya Classic Apt., Gandhinagar, T.S. have Lost Original Sale Deed Doc. No. 6744/2000, while travelling at Gandhinagar. If found, plz. Contact: 9848581827. NT-96398

★I, KODIMELA VENKATESHWARA RAO, S/o. Late K.Hanumaiah, R/o. Flat No. 502, M.R. Fortune Prime, Gayathri Nagar, Jillelaguda, Meerpet, Hyd.-500 097. I Lost My Original Registered Link Document No. 533/1988, Date: 20-01-1988 at SRO Hyderabad East. If found any, pls. Call: 8328455231. NT-319362

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

గంజాయి విక్రేతల అరెస్టు

సిటీబ్యూరో, జనవరి 31 (నమస్తే తెలంగాణ): గంజాయి రవాణా చేస్తున్న ఓ వ్యక్తితో పాటు ఇంట్లో విక్రయిస్తున్న మరో మహిళను బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. బాలానగర్ ఎస్ఓటీ ఇన్స్పెక్టర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి కథనం ప్రకారం.. కర్ణాటక ప్రాంతానికి చెందిన మంజునాథ్ (24) చెడు స్నేహంతో వ్యసనాలకు అలవాటు పడ్డాడు. సులభంగా డబ్బు సంపాదించేందుకు గంజాయి విక్రయించాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమ